

**యూనిట్ 1**

# 1. పిల్లల్లారా! పాపల్లారా!

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి





★ చిత్రాన్ని చూడండి. చిత్రంలో ఎవరెవరున్నారు? ఏమి చేస్తున్నారు?

★ పిల్లలు ఫోటోలలో ఉన్నవాళ్ళ గురించి ఏమి మాట్లాడుకుంటున్నారు?

★ మీ పాఠశాలలో కూడా ఇలాంటి ఫోటోలు ఉన్నాయా? వారు ఎవరు? వారిని గురించి చెప్పండి.

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా పదాలు - అర్థాలు అన్న పట్టికలో చూసి తెలుసుకోండి.



పిల్లల్లారా పాపల్లారా
రేపటి భారత పౌరుల్లారా
పెద్దలకే ఒక దారిని చూపే పిల్లల్లారా ॥ పిల్లల్లారా ॥

మీ కన్నుల్లో పున్నమి జాబిలి ఉన్నాడు
ఉన్నాడు... పొంచున్నాడు
మీ మనసులలో దేవుడు కొలువై ఉన్నాడు
ఉన్నాడు... అతడున్నాడు ...

భారతమాతకు ముద్దుల పాపలు
మీరేలే... మీరేలే...
అమ్మకు మీపై అంతేలేని ప్రేమేలే
ప్రేమేలే... ప్రేమేలే... ॥ పిల్లల్లారా ॥

భారతదేశం ఒకటే ఇల్లు
భారతమాతకు మీరే కళ్ళు
మీరే కళ్ళు... మీరే కళ్ళు...
జాతిపతాకం పైకెగరేసి
జాతిగౌరవం కాపాడండి
బడిలో, బయటా అంతా కలిసి
భారతీయులై మెలగండి
కన్యాకుమారికి కాశ్మీరానికి
అన్యోన్యతను పెంచండి
వీడని బంధం వేయండి ॥ పిల్లల్లారా

రచన : దాశరథి కృష్ణమాచార్యులు

©SCERT not to be republished



## ఇవి చేయండి



### I వినండి - ఆలోచించి చెప్పండి



(అ) గేయాన్ని లయబద్ధంగా పాడండి.

(ఆ) పాఠం చిత్రం చూడండి. చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?

(ఇ) గేయభావాన్ని మీ సొంతమాటల్లో చెప్పండి.

### II చదవండి - అర్థంచేసుకొని చెప్పండి - రాయండి



(అ) గేయంలో రెండేసిసార్లు వచ్చిన పదాలు ఉన్నాయి. ఆ పదాలున్న వాక్యాలకింద గీత గీయండి. చదవండి.

(ఆ) కింది పదాలను చదవండి. గేయంలో గుర్తించి గీత గీయండి.

భారతదేశం, పౌరులు, అమ్మ, పిల్లల్లారా, జాతిపతాకం, కన్యాకుమారి, కాశ్మీరు, దేవుడు, పున్నమి జాబిలి, అన్యోన్యత.

(ఇ) కింది పేరాను చదవండి. పేరాలోని అక్షరాలను వర్ణమాలలో గుర్తించి వాటికి '◯' చుట్టండి.

మనదేశం భారతదేశం. మనం భారతీయులం. మనదేశంలో ఎన్నో జాతుల వాళ్ళు, మతాలవాళ్ళు కలిసిమెలిసి ఉన్నారు. ఎన్నో భాషలు మాట్లాడతారు. భాషలు, మతాలు ఏవైనా అందరం భారతీయులం అనే భావనతో ఉంటారు.

**వర్ణమాల**

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ
ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః
క ఖ గ ఘ ఙ
చ ఛ ఛ జ ఝ ఝ ఞ
ట ఠ డ ఢ ణ
త థ ద ధ న
ప ఫ బ భ మ
య ర ఱ ల ళ వ శ ష స హ

© SCERT not to be republished

**(ఈ) కింది గేయపంక్తులు తారుమారై ఉన్నాయి. గేయం చదివి వాటిని సరిచేసి క్రమంగా రాయండి.**

జాతిగౌరవం కాపాడండి
భారతీయులై మెలగండి
బడిలో, బయటా అంతా కలిసి
జాతిపతాకం పైకెగరేసి

**(ఉ) కింది నినాదాలను హావభావాలతో చదవండి.**

1. జై హింద్!
2. వందే మాతరం!
3. భారతమాతాకీ జై!
4. జై జవాన్! జై కిసాన్!

## III రాయండి



**(అ) జాతిగౌరవం కాపాడడమంటే ఏమిటి? ఇందుకోసం మీరు ఏమి చేస్తారు?**

**(ఆ) గేయం సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.**

## IV పదజాలం

**(అ) కింది వాక్యాలు చదవండి. గీత గీసిన పదాలను గమనించండి.**

1. జాతరలో అమ్మ నాకోసం బొమ్మ కొన్నది.
   జాతరలో అమ్మ నాకోసం బొమ్మలు కొన్నది.
2. బజారునుంచి మామయ్య నాకోసం ఒక పండు తెచ్చాడు.
   బజారునుంచి మామయ్య నాకోసం పండ్లు తెచ్చాడు.
3. పిల్లలు బంతి తెచ్చారు.
   పిల్లలు బంతులు తెచ్చారు.

పై వాక్యాల్లో మొదటి వాక్యంలోని గీత గీసిన పదం ఒక వస్తువును తెలియజేస్తుంది. ఇలాంటి పదాన్ని **"ఏకవచనం"** అంటారు. రెండో వాక్యంలోని గీత గీసిన పదం ఒకటికన్న ఎక్కువ వస్తువులను తెలియజేస్తుంది. ఇలాంటి పదాన్ని **"బహువచనం"** అంటారు.

**(ఆ) కింది పదాలు చదవండి. వాటిలో ఏకవచన, బహువచన పదాలను కింది పట్టికలో రాయండి.**

పుస్తకాలు, ఇల్లు, బండి, గాజులు, టోపీలు, దారి, పాపలు, చొక్కా, కుర్చీలు

© SCERT not to be republished

| | ఏకవచన పదాలు | బహువచన పదాలు |
|---|---|---|
| ఉదా : | దారి | పాపలు |

**(ఆ) కింది గళ్ళలోని అక్షరాలను చదవండి. వాటితో ఏర్పడే పదాలు పట్టికలో రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| క | అ | ప | ల | ర |
| జ | వ | డ | గ | త |
| ం | న | ద | మ | శ |
| ఉ | ఈ | చ | స | బ |
| ళ | య | హ | ఊ | ఐ |

| | రెండు అక్షరాల పదాలు | మూడు అక్షరాల పదాలు | నాలుగు అక్షరాల పదాలు |
|---|---|---|---|
| ఉదా : | వడ | పలక | తలగడ |

## V సృజనాత్మకత




**(అ) కింది గేయాన్ని పొడిగించండి.**

చేయి చేయి కలుపుదాం
సేవచేయ కదులుదాం
ప్రజలకొరకే సంఘంగా
ప్రతి నిమిషం కదులుదాం
అవయవాలు ఏవయినా
ఆత్మమాత్ర మొక్కటే
ప్రాంతాలు వేరైనా

........................... ఒక్కటే
భాషలు వేరైనా
.........................................
మనుషులు వేరైనా
...................................................
...................................................
................................................

© SCERT not to be republished

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



**(అ) కింది పదాలు చదవండి, మీకు తెలిసిన ఇతర భాషలలో వాటిని ఏమంటారో రాయండి.**

| | | | |
|---|---|---|---|
| దేశం | : | పిల్లలు | : |
| చందమామ | : | కళ్ళు | : |
| ప్రేమ | : | పతాకం | : |

**(ఆ) గేయ సారాంశాన్ని మీ మాతృభాషలో రాయండి.**

**(ఇ) ఇతర భాషల్లోని దేశభక్తి గేయాలను సేకరించండి. గోడపత్రికలో ప్రదర్శించండి. రాగంతో పాడండి.**

## VII భాషను గురించి తెలుసుకుందాం



**(అ) కింది పేరాను చదవండి.**

గౌతమి హైదరాబాదు వెళ్ళింది. అక్కడ జూపార్కుకు వెళ్ళింది. సింహం, పులులు, ఏనుగులు, జింకలు మొదలైన జంతువులను చూసింది.

పై పేరాలో వాక్యం పూర్తికాగానే ఉంచిన గుర్తును **వాక్యాంత బిందువు** (ఫుల్ స్టాప్) అంటారు. వాక్యం పూర్తికాగానే ( . ) ఈ గుర్తు పెడతాం. వాక్యంలో కొద్దిసేపు ఆగి మళ్ళీ కొనసాగించడానికి **కామా** ( , ) గుర్తు పెడతాం.

**(ఆ) కింది పేరాను చదవండి. సరైనచోట చుక్క ( . ) కామా ( , ) గుర్తులను పెట్టండి.**

రామయ్యకు పెద్ద తోట ఉంది ఆ తోటలో మామిడి జామ సపోటా చెట్లు ఉన్నాయి చెట్లమీద కాకులు చిలకలు గోరింకలు మొదలైన పక్షులు ఉంటున్నాయి.

**(ఇ) పై పేరాలో పండ్లపేర్లు, పక్షులపేర్లు చదివారుకదా! ఇలా పేర్లను తెలిపే పదాలను నామవాచకాలంటారుకదా!**

**మీ తరగతిలో ఉన్నవాళ్ళ పేర్లను రాయండి.**



### నేనివి చేయగలనా ?



1. గేయాన్ని రాగంతో పాడగలను. ఔను / కాదు
2. గేయాన్ని ధారాళంగా చదవగలను. దాని భావాన్ని సొంతమాటల్లో చెప్పగలను. ఔను / కాదు
3. గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను. ఔను / కాదు
4. గేయాన్ని పొడిగించి రాయగలను. ఔను / కాదు

© SCERT not to be republished